ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 89
సంచిక : 206
పేజీలు : 3

శుక్రవారం, ఏప్రిల్ 10, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## మినీ స్టేడియం:

## రూ. 4 కోట్లతో క్రీడా మైదానం



**ఏప్రిల్ 9, ఏప్రిల్9,భద్రాద్రి కొత్తగూడెం**: భద్రాచలం పట్టణ క్రీడాకారుల చిరకాల స్వప్నం నెరవేరబోతోంది. ఇక్కడ మినీ స్టేడియం నిర్మాణానికి అన్ని అడ్డంకులు తొలగిపోయాయని భద్రాచలం ఐటీడీఏ పీఓ బి. రాహుల్ వెల్లడించారు. స్టేడియం కోసం ప్రభుత్వం ఇప్పటికే 5 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ జీవో జారీ చేసిందని ఆయన తెలిపారు.మొదట ఈ స్టేడియం కోసం రూ. 2.50 కోట్లు మంజూరు కాగా, ఆ నిధులు సరిపోవని గుర్తించి క్రీడల శాఖ మంత్రికి నివేదించినట్లు ఆయన పేర్కొన్నారు. దీనికి స్పందించిన మంత్రి అదనంగా మరో రూ. 1.50 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించారని, దీంతో మొత్తం రూ. 4 కోట్ల వ్యయంతో అధునాతన వసతులతో స్టేడియం నిర్మించనున్నట్లు పీఓ వివరించారు. నెల రోజుల్లోనే ఈ పనులకు శంకుస్థాపన చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- **డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**టీ మీడియా ,ఏప్రిల్ 9,ఎర్రుపాలెం:**విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.డిప్యూటీ సి.ఎం., గురువారం ఎర్రుపాలెం మండలం కేంద్రంలోని టి.జి.ఎస్.డబ్ల్యు. రెసిడెన్షియల్ స్కూల్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి విద్యార్థులు విద్యా సంస్థలకు చేరుకోవడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో కొంతమంది స్నేహితులు, అమ్మ ఫౌండేషన్ సహకారంతో సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఇది విద్యార్థులను చదువుకు ప్రోత్సహించేందుకు ఇచ్చే చిన్న బహుమతిగా అన్నారు.విద్య ద్వారానే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకం తెలంగాణ ప్రభుత్వానికి ఉందన్నారు. ప్రతి పేద విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనారిటీ అన్ని వర్గాల విద్యార్థులు ఒకేచోట చదివే విధంగా డిజిటల్ విద్య, ఇంగ్లీష్ మీడియం, క్రీడా మైదానాలు, ల్యాబ్, లైబ్రరీ వంటి సదుపాయాలతో ఈ పాఠశాలలు రూపొందుతున్నాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 పాఠశాలల పనులు ప్రారంభమైనట్లు, మధిర నియోజక వర్గంలోని బోనకల్ మండలం సిరిపురం గ్రామంలో పాఠశాల వేగంగా నిర్మాణంలో ఉందని తెలిపారు .ప్రస్తుతం ప్రభుత్వ విద్యాసంస్థల్లో సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు జూన్ 2 నుండి అన్ని పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభించనున్నట్లు, వారంలో మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగి జావ అందించనున్నట్లు తెలిపారు. ఇకపై ఒక్క విద్యార్థి కూడా ఆకలితో ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ పాఠశాలల్లో ఉచిత రవాణా, అల్పాహారం, భోజనం, యూనిఫాం, పుస్తకాలు, నాణ్యమైన విద్య అందించబడుతుందని తెలిపారు. గ్రామాల్లో ఉన్న రైతులు తమ పిల్లల చదువుల కోసం ఖర్చు చేస్తున్న డబ్బు ఇకపై ఆదా అవుతుందని చెప్పారు.ప్రజాపాలన తర్వాత డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలు 200 శాతం పెంచినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి తల్లిదండ్రులకు గర్వకారణం కావాలని సూచించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి 8వ తరగతి నుండి 10వ తరగతి, ఇంటర్ చదువుతున్న బాలురు, బాలికలకు అమ్మ ఫౌండేషన్ ద్వారా మొత్తం 648 సైకిళ్లను డిప్యూటీ సీఎం చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన విద్య అందించేందుకు భారీగా వ్యయం చేస్తోందన్నారు.ఖమ్మం జిల్లాలో 5 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మించ నున్నట్లు, అదే విధంగా ప్రతి నియోజక వర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మాణం జరుగుతోందని చెప్పారు. అలాగే ఖమ్మం జిల్లా విద్యాశాఖ ఎఫ్ఆర్ఎస్ హాజరులో విద్యార్థులు, సిబ్బంది పరంగా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా డిప్యూటీ సీఎం మార్గదర్శకత్వంలో ఖమ్మం విద్యాశాఖ మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్ధికి సహకరించండి

- **డిప్యూటీ సీఎం కు సర్పంచ్ ఉపేందర్ వినతి**



**టీ మీడియా, ఏప్రిల్ 09, ముదిగొండ** :ముదిగొండ మండల కేంద్రం పరిధిలోని పలు పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే మంజూరు చేసి, గ్రామాభివృద్ధికి సహకరించాలని ముదిగొండ సర్పంచ్ కట్టకూరి ఉపేందర్ శాలువాతో సత్కరించి స్వాగతం పలికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి వినతి పత్రం అందజేశారు. గురువారం నాడు ఆయనను కలిసి గ్రామంలోని ప్రధాన సమస్యలను వివరించారు.సర్పంచ్ తన వినతి పత్రంలో మొత్తం 15 ప్రధాన డిమాండ్లను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వాటిలో ముఖ్యమైనవి: విద్యా రంగం:లి ప్రభుత్వ జూనియర్ కళాశాల హాస్టల్ నిర్మాణం మరియు నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలి.మౌలిక సదుపాయాలు: గ్రామ పంచాయతీకి నూతన భవన నిర్మాణం, ముదిగొండలో శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయానికి నూతన భవనాన్ని నిర్మించాలి. **రహదారులు:** రాఘవపురం నుండి తెల్దారిపల్లి వరకు, రాఘవపురం నుండి నాగమయ్య గుడి వరకు, మరియు ముదిగొండ జూనియర్ కాలేజీ నుండి రైతు వేదిక వరకు బీటీ రోడ్లు మంజూరు చేయాలి. అలాగే గ్రామంలోని ఎస్టీ బజారులో డబుల్ లేయర్ సి.సి రోడ్డుతో పాటు ఇతర అంతర్గత సి.సి రోడ్లు నిర్మించాలి. రైతు సంక్షేమం:లి గ్రామంలో వరి మరియు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి.




# మొక్కజొన్న విత్తన కంపెనీల మోసం



- **పంటకు నిప్పు పెట్టిన గిరిజన రైతులు**
- **రైతులను ఆదుకోవాలి: బొంతు రాంబాబు**

**టీ మీడియా ,ఏప్రిల్ 9, కామేపల్లి:-** ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న విత్తన కంపెనీల ఆర్గనైజేర్లు , మధ్యవర్తుతుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ అన్నారు.రబీ వ్యవసాయ సీజన్లో రైతులకు మొక్కజొన్న విత్తన కంపెనీలు విత్తనాలు సరఫరా చేసి, పంట కొనుగోలు చేస్తామని ,ముందస్తుగా ఎకరాకు 20,000 అడ్వాన్సుగా ఇస్తామని క్వింటాలకు 3300 ధర చెల్లిస్తామని, అవసరమైన పురుగుమందులు ఎరువులు సరఫరా చేస్తామని రైతులను నమ్మించి విత్తన మొక్కజొన్న సాగు చేయుచి , రైతులకు ముందస్తుగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, రైతులు శ్రమపడి పంట పండిచిన తీరా పంట చేతికి వచ్చేసరికి కంపెనీలు చేతులెత్తేసి రైతులను ముంచు తున్నాయని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఉపాధ్యక్షుడు



ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం కామేపల్లి మండలం హరిచంద్ర పురం శ్రీరాం నగర్ తండాలో విత్తన మొక్కజొన్న కంపెనీల చేతిలో మోసపోయి పంట నిప్పు పెట్టిన రైతులు పంట పొలాలను తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించింది. విషయంపై మంగళవారం రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో

మిగతా 3లో



## తుమ్మలపల్లిలో పోషణ పక్వాడా సమావేశం

**టీ మీడియా ,ఏప్రిల్ 9 ,కొణిజర్ల:** మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సర్పంచ్ డేరంగుల వెంకటరమణ అధ్యక్షతన పోషణ పక్వాడా సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ డి. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, ఏప్రిల్ 9 నుంచి 23 వరకు 15 రోజుల పాటు పోషణ పక్వాడా కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. తల్లి-శిశు పోషణ, ప్రారంభ దశ అభివృద్ధి, ఆటల ఆధారిత విద్య, స్క్రీన్ టైమ్ తగ్గింపు, అంగన్వాడీ అభివృద్ధి వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు.సర్పంచ్ డేరంగుల వెంకటరమణ గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని, పిల్లలకు తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఉప సర్పంచ్ పూర్ణకంటి కృష్ణయ్య పిల్లల బరువు, పోషణ స్థితిని క్రమం తప్పకుండా పరిశీలించాల్సిన అవసరాన్ని వివరించారు.పంచాయతీ కార్యదర్శి కిషోర్ బాల్య వివాహాలను నిరోధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కే. గీత, అంగన్వాడీ ఉపాధ్యాయులు సుజాత, ఆదిలక్ష్మి, రూపా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశద్రోహం కేసు ఉపసంహరించాలి.

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్

**టీ మీడియా ,ఏప్రిల్ 9 ,కొణిజర్ల:**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు పోటు రంగారావు పై నమోదైన దేశద్రోహం, ఇతర కుట్ర కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. గురువారం రామనరసయ్య నగర్‌లో జరిగిన సమావేశంలో వైరా డివిజన్ నాయకుడు పాశం అప్పారావు మాట్లాడారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాయకులపై తప్పుడు కేసులు మోపడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. పోటు రంగారావు గత 50 సంవత్సరాలుగా ప్రజా ఉద్యమాల్లో పనిచేస్తున్నారని, అలాంటి వ్యక్తిపై కేసులు నమోదు చేయడం అన్యాయమని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారిపై ఒత్తిడి తీసుకురావడానికి ఈ కేసులు బనాయిస్తోందని ఆరోపించారు. వెంటనే దేశద్రోహం, యూఏపీఏ వంటి కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుగులోతు శివ, గోగుల సోములు, గండికోట రమేష్, గోగుల ఎంకన్న, ఆలకుంట ఎంకన్న, ఎత్తర రమేష్, బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముదిగొండలో డిప్యూటీ సీఎం పర్యటన

### -మొక్కతో స్వాగతం పలికిన తహసీల్దార్



**టీ మీడియా, ఏప్రిల్ 09, ముదిగొండ** :తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గురువారం ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక అధికారులు మరియు ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు.పర్యావరణ హితంగా మర్యాదపూర్వక స్వాగతం డిప్యూటీ సీఎం పర్యటనలో భాగంగా ముదిగొండ మండల తహసీల్దార్ రవి ఉప ముఖ్యమంత్రికి ఒక వినూత్న రీతిలో స్వాగతం పలికారు. సాధారణంగా ఇచ్చే పుష్పగుచ్ఛాలకు (బొకేలకు) భిన్నంగా, పర్యావరణ స్పృహను చాటుతూ ఆయనకు ఒక పూల మొక్కను అందజేసి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. తహసీల్దార్ రవి చేసిన ఈ వినూత్న ప్రయత్నాన్ని భట్టి విక్రమార్క అభినందించారు.ఈ పర్యటనలో భాగంగా డిప్యూటీ సీఎం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను


## ప్రారంభించిన చైర్మన్ సీతారాములు



**టీ.మీడియా,ఏప్రిల్9, నేలకొండపల్లి:** మండలంలోని చెర్వుమాదారం, పైనంపల్లి, నాచేపల్లి, ముజ్జుగూడెం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు ప్రారంభించినారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా రైతులందరు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలించి తగిన మద్దతు ధరను పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యర్రయ్య, ఏవో రాధా, ధరవత్ బాలాజీ, మార్కెట్ డైరెక్టర్ సురేపల్లి రవి, సర్పంచ్ ఎల్లయ్య, ఈవూరి శ్రీనివాసరెడ్డి, వేగినాటి లక్ష్మినర్సయ్య, నల్లని మల్లిఖార్జున, ఉపసర్పంచ్ నాగప్రసాద్, కృష్ణ, లక్ష్మినారాయణ, భూక్యా రవి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితుల పునరావాసంపై గ్రామసభలో సమీక్ష





**టీ.మీడియా,ఏప్రిల్9,చింతూరు:**చింతూరు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పోలవరం అడ్మినిస్ట్రేటర్ అధికారి అభిషేక్ పునరావాసానికి సంబంధించిన ముఖ్య విషయాలను వివరించారు.తాడ్వాయి సమీపంలో చింతూరు గ్రామస్తులు పరిశీలించిన భూములు3వ బ్లాక్ -- హైవేకు ఆనుకుని ఉన్న భూమి12వ బ్లాక్ -- హైవే నుండి కొద్దిగా లోపల ఉన్న రెండవ భూమి ఎంచుకోగా 12వ బ్లాక్‌లో మొదటి ప్రాధాన్యతగా 500 ప్లాట్లు సిద్ధంగా ఉన్నాయి అనిమొత్తం 750 మంది లబ్ధిదారుల్లో, మొదటి విడతగా ముందుగా వచ్చే 500 మందికి ఈ ప్లాట్లు కేటాయించబడతాయి అని మొదటి ప్రాధాన్యతగా 500 మంది తమ ఇళ్ళు స్వయంగా నిర్మించుకునేందుకు సిద్ధంగా ఉన్నవారికి మాత్రమే స్థలం ఇవ్వబడుతుంది అని తెలియజేశారు.మొదటి ప్రాధాన్యత గా 500 మంది కి ఫ్లాట్స్ తో పాటుగా డ్రాఫ్ట్ అవార్డు చేసి ఫైనల్ అవార్డు పాస్ అయిన తరువాత, 2013 భూసేకరణ చట్టం ప్రకారంఆర్ ఢ ఆర్ **ప్యాకేజీ:** 6,36,000ఇళ్ల **నిర్మాణానికి అదనపు ప్యాకేజీ:** 3,54,000ఈ మొత్తాలు పట్టా ఇచ్చి ఒక నెలలోపు విడుదల చేయబడతాయి అని తెలిపారు.తమ ఇళ్లు తామే నిర్మించుకోవాలనుకునే వారు ముందుగా దరఖాస్తు చేస్తే, వారికి ప్రాధాన్యతతో స్థలం , డబ్బు త్వరగా అందుతుంది అని తెలిపారు.వన్ టైం సెటిల్మెంట్ (ఓ టి ఎస్ ) ఎంచుకునే వారికి కూడాఇంటి స్థలం ం నిర్మాణ ప్యాకేజీ ం ఆర్ ఢఆర్ ప్యాకేజీఫైనల్ లిస్ట్ విడుదలైన ఒక నెలలోపు మొత్తం డబ్బు నేరుగా బ్యాంక్ ఖాతాలో జమ అవుతుంది అన్నారు.మిగిలిన వారికి ఇవ్వమని కాకుండా మిగిలిన వారు కూడా అపోహలకు గురికావద్దని అందరి భూమి ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వం సిద్ధం చేసి ఉన్న ఫ్లాట్ లను మొదటి ప్రాధాన్యత గా ఇవ్వడం జరుగుతుందని మిగతా వారికి కూడా రావాల్సిన ప్యాకేజీ అందుతుందని అది మా బాధ్యత అని తెలిపారు. 3 బ్లాక్ పై ఫ్లాట్ లు సిద్ధం చేయలేదని సిద్ధం చేసిన తరువాత మొదటి ప్రాధాన్యత అనంతరం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు .అపోహలు, వదంతులను నమ్మకుండా లబ్ధిదారులు తమకు అనుకూలమైన నిర్ణయం తీసుకోవాలని అధికారులు సూచించారు.12వ బ్లాక్ నంబర్‌లో తాడ్వాయి లో ముందుగా 'ఇల్లు స్వయంగా నిర్మించుకుంటాం' అనే ఆప్షన్‌ను ఎంచుకున్న వారు అంటే గతంలో సమ్మతి పత్రాలు ఇచ్చిన వారు 350 మందికి పైగా ఉన్నారని తెలిపి . అదే విధంగా, మిగిలిన వారిలో కూడా ఎవరికైనా స్వయంగా ఇల్లు నిర్మించుకోవాలనే ఆసక్తి ఉంటే, వారికి మొదటి ప్రాధాన్యత వారికి ఇస్తామని మీ విల్లింగ్ పై అభిప్రాయం చెప్పాలని అధికారులు తెలిపారు.

# ముచ్చర్లలో ఫార్మేషన్ రోడ్డు పనులకు శంకుస్థాపన



**టీ మీడియా ఏప్రిల్ 9 కామేపల్లి:** మండలంలోని ముచ్చర్ల గ్రామపంచాయతీ లో రైతుల సౌకర్యార్థం పెద్దమ్మ తల్లి గుడి నుండి జగన్నాథ్ తండా వరకు చేపట్టనున్న గ్రావెల్ రోడ్డు పనులను సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ గురువారం నాడు ప్రారంభించారు. పంట పొలాలకు వెళ్లే మార్గంలో ఇబ్బందులు తొలగించేందుకు ఈ ఫార్మేషన్ పనులు చేపట్టినట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ అశోక్, కార్యదర్శి అనురాధ, మాజీ పీఏసీఎస్ చైర్మన్ చిదంబర రావు, వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.సబ్ జైలర్ కుటుంబానికి యాదవ్ పరామర్శ

? టీ మీడియా, ఏప్రిల్ 9 కామేపల్లి: ఖమ్మం జిల్లా కేంద్ర కారాగారం సబ్ జైలర్ గుండ్ల బాలరాజు మాతృమూర్తి గుండ్ల దుర్గమ్మ దశదిన కర్మ గురువారం కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో జరిగింది. ఇటీవల అనారోగ్యంతో మరణించిన దుర్గమ్మ నివాసానికి కామేపల్లి మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ విచ్చేశారు.ఈ సందర్భంగా దుర్గమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సబ్ జైలర్ బాలరాజును, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. "ప్రతి ఒక్కరికీ తల్లి లేని లోటు తీర్చలేనిదని, కాలగమనంలో మరణం ఎవరికైనా తప్పదని" పేర్కొంటూ వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గుండ్ల శ్రీను, చీమ కవిత, గుండ్ల ప్రకాశం, దాసరి సీతారాములు, ఆదూరి ఆనందరావు, గుండ్ల కృష్ణ, గొల్లపల్లి కృష్ణయ్య, తేలూరి ఉప్పలయ్య, గుండ్ల వెంకటరత్నం, గొల్లపల్లి బిక్షమయ్య, ఇనప నాగేశ్వరరావు, తేలూరి వీరభద్ర, నీరుడు బిక్షం, గుండ్ల రమేష్, గుండ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## పశువుల కొట్టం నిర్మాణం పూర్తి

### - లబ్ధిదారులకి చెక్కుల పంపిణీ

**టీ మీడియా, ఏప్రిల్ 09, ముదిగొండ** :కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధి హామీ పథకంలో భాగంగా మంజూరైన పశువుల కొట్టం నిర్మాణం పూర్తి చేసుకున్న న్యూ లక్ష్మీపురం లబ్ధిదారులు యలగందుల సాయిబాబు 60,793/- , వడ్డేపూడి కోటమ్మ 60,600/- కి రూపాయలు ప్రభుత్వం నుండి మంజూరైన ఆర్థిక సాయాన్ని గురువారం అందజేశారు.గ్రామంలో పశువుల కొట్టం నిర్మాణం శాస్త్రీయంగా, నిబంధనల ప్రకారం పూర్తి కావడంతో సంబంధిత నిధుల చెక్కును గ్రామ సర్పంచ్ సలీమా ఖాసీం బాబు చేతుల మీదుగా లబ్ధిదారులకి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు పంచాయతీ కార్యదర్శి డేగల సురేష్ (క్యాటిల్ షెడ్) స్వరూప ఉన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ సలీమా ఖాసీం బాబు మాట్లాడుతూ.. పశుపోషణ చేసే రైతులకు ఆర్థికంగా ఆసరా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన కోరారు. పశువుల కొట్టాల నిర్మాణం ద్వారా పశువులకు మెరుగైన వసతి దొరకడమే కాకుండా, రైతులపై ఆర్థిక భారం తగ్గుతుందని గ్రామ పంచాయతీ కార్యదర్శి డేగల సురేష్ తెలిపారు.

## నాణ్యమైన విద్యతోనే బడులలో నమోదు పెరుగుదల

### ఏఎంవో పెసర ప్రభాకర్‌రెడ్డి

**టీ మీడియా,ఏప్రిల్09,సింగరేణి(కారేపల్లి) :** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడం ద్వారానే విద్యార్థుల ప్రవేశాల నమోదు పెరుగుతుందని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి(ఏఎంవో) పెసర ప్రభాకర్ రెడ్డి అన్నారు.కారేపల్లి మండలం ప్రాథమికోన్నత పాఠశాల తొడితలగూడెం, ప్రాథమిక పాఠశాల పంతులునాయక్‌తండా లను ఆయన సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసి బోధన అభ్యసన ప్రక్రియలను పరిశీలించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఇంటరాక్ట్ అయ్యారు. ప్రాథమిక పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా అమలు పరచబడుతున్న ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని తనిఖీ చేశారు.ఈసందర్భంగా మానిటరింగ్ అధికారి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో ఫైవ్ ప్లస్ వన్ సిస్టం అమలులో ఉందన్నారు. పిల్లలలో అభ్యాసం పెరగటానికి పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్కులను సమన్వయం చేస్తూ బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహించాలన్నారు. తరగతి గదులలో జరిగే నాణ్యమైన బోధన ద్వారా మాత్రమే విద్యార్థులు వారి తల్లిదండ్రులు బడుల వైపు ఆకర్షితమవుతారన్నారు. మానిటరింగ్ అధికారి వెంట సీఆర్పీ కిషోర్ బాబు,తదితరులు ఉన్నారు.






## ఐటీసీ యాజమాన్యం సమస్యలు పరిష్కరించాలి

### జేఏసీకి మాజీ జడ్పీటీసీ మద్దతు

**టీ.మీడియా,ఏప్రిల్9,బూర్గంపహాడ్,:** గత కొన్ని రోజులుగా కాంట్రాక్టు కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం రిలే దీక్షలు చేపడుతున్నా ఐటీసీ యాజమాన్యం పట్టించుకోక పోవడం శోచనీయమని, కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ఐటీసీపై ఉందని మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత కార్మిక పక్షాన నిలబడి మద్దతు తెలిపారు. గురువారం 15వ రోజుకు రిలే నిరాహార దీక్షలు చేరడంతో బీఆర్ఎస్ నాయకులతో శిబిరం వద్దకు వెళ్లిన ఆమె కార్మికులతో కలిసి రిలే దీక్షల్లో పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 14 రోజులు పూర్తయినా ఐటీసీ యాజమాన్యం నుండి ఎలాంటి పిలుపులేదని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటే వారిని ఐటీసీ యాజమాన్యం తక్షణమే చర్చలకు పిలవాలన్నారు.ఈ రిలే దీక్షలకు బీఆర్డీయూ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీను, యూత్ ప్రెసిడెంట్ సోము లక్ష్మిచైతన్యరెడ్డి, కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు కుందూరు పెద్దిరెడ్డి, తాళ్లగొమ్మూరు సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి, బీఆర్ఎస్ నాయకులు చల్లకోటి పూర్ణ, వెంకటరమణ, చట్టు ఆంజనేయులు, సురేష్, శ్రీను, యారం వెంకటరెడ్డి, యక్కంటి నరేష్రెడ్డిలు కార్మికుల దీక్షకు మద్దతు పలికారు. ఈ దీక్షా శిబిరంలో కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బల్లెం నాగయ్య, ఎండీ యాకూబ్‌పాషాతో పాటు జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.



## జల ధార -జల హారతి కార్యక్రమం

**టీ.మీడియా,ఏప్రిల్9,చింతూరు:**పోలవరం జిల్లా, చింతూరు మండలం, పెద్దసీతనపల్లి గ్రామం లో పంచాయితీ సెక్రటరీ వి క్రిష్ణమణి అధ్యక్షతన,ముఖ్య అతిథిగా స్పెషల్ ఆఫీసర్ జయలక్ష్మి గురువారం హాజరయ్యారు , 100 రోజులు జల ధార – జలహారతి కార్యక్రమం లో భాగంగా మొదటిగా పంచాయతీ సెక్రెటరీ క్రిష్ణమణి మాట్లాడుతూ పెద్ద సీతనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో పెద్ద సీతనపల్లి, కొల్తూరు, కన్నయిగూడెం, కొండపల్లి మరియు బొడ్రాయి గూడెం సంబంధించి ఇరిగేషన్ ప్రాజెక్టులు గుర్తించి ప్రతిపాదనలు చేసి ప్రభుత్వానికి పంపిస్తామని తెలియజేశారు . జల ధార – జలహారతి కార్యక్రమం లో భాగంగా స్పెషల్ ఆఫీసర్ జయలక్ష్మి మాట్లాడుతూ భూగర్భజలాను ప్రతి ఒక్క వ్యక్తి కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందని, నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని ప్రతి ఇంటిలో మన పిల్లలకు కూడా నిరుపయోగంగా అవసరానికి మించి నీటిని వాడడాన్ని నేర్పించాలని తెలియజేస్తూ అలాగే పిల్లలకు జంక్ ఫుడ్, ఐసు లు, ప్లాస్టిక్ లో నిలువ చేసిన పదార్థాలు తినవద్దని ఇవి తినటం వలన పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారు. అలాగే పిల్లలు సెల్ ఫోన్ లు గంటలు గంటలు చూడటం వలన బ్రెయిన్ మందగిస్తుందని, బాల్యవివాహాలు చేసుకోవద్దని బాల్య వివాహం వలన బిడ్డకు తల్లికి ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి కావున బాల్యవివాహాలు నిర్మూలించాలని, మన గ్రామ పంచాయతీ పరిధిలో డ్రాప్స్ పిల్లలు ఎవరు ఉండకూడదని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో శీలం తమ్మయ్య, మడకం లక్ష్మయ్య, శ్యామల వెంకటేశ్వర్లు, మడకం సుబ్బారావు, పీసా గ్రామసభ కార్యదర్శి వంజం పొద్దయ్య, అగ్రికల్చర్ అసిస్టెంట్ నవీన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్, శ్యామల వినోద్, శ్యామల జోగారావు, శ్యామల అనిల్, మాజీ సర్పంచ్ మడివి అమ్మాజీ, మూట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సమాచారం ఇస్తే రూ.5వేలు



**టీ మీడియా,ఏప్రిల్9, మహబూబాబాద్:**జిల్లాలో గంజాయి సమాచారం అందించిన వారికి రూ.5 వేల బహుమతి అందజేయనున్నట్లు జిల్లా ఎస్పీ శబరిష్ ప్రకటించారు. యువత ఆరోగ్యం, భద్రత, భవిష్యత్తు కాపాడటానికి గంజాయి వినియోగం, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వినియోగదారులు లేదా సరఫరా చేసే వ్యక్తుల వివరాలు 8712656999 మొబైల్ ఫోనికి సమాచారం అందించిన వారికి రూ.5 వేలు బహుమతి ఇస్తామన్నారు.



## కన్న కూతురు పై కత్తితో దాడి చేసిన తండ్రి

**టీ మీడియా,ఏప్రిల్9, దమ్మపేట** :కన్న కూతురిపై ఓ వ్యక్తి కత్తితో దాడి చేసిన విషాద సంఘటన గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దమ్మపేట మండలానికి చెందిన దుర్గారావు అనే వ్యక్తి తరచూ మద్యం తాగి భార్యతో గొడవ పడుతూ ఉండేవాడు. ఈ నేపథ్యంలో గొడవలు పడొద్దని వారించిన కూతురు తిరుపతమ్మ పై గురువారం రాత్రి తండ్రి కత్తితో దాడి చేసి పారిపోయినట్లు సమాచారం. దాడిలో గాయపడిన తిరుపతమ్మ ను స్థానికులు గమనించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## ఎమ్మెల్యే ను కలిసిన అర్చకులు

**టీ మీడియా,ఏప్రిల్9,భద్రాచలం:**భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ అర్చకులు, అధికారులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు ఎదురవుతున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, వేదాశీర్వచనం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు పూర్తి బిల్లుల మంజూరు

**టీ మీడియా,ఏప్రిల్09,సింగరేణి(కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని రావోజీ తండ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద మంజూరైన ఇళ్ల పనులు వేగంగా కొనసాగుతున్నాయి. స్లాబ్ పనులు పూర్తి చేసుకున్న లబ్ధిదారుల గృహాలను సంబంధిత అధికారులు పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అమలు చేస్తున్న నూతన నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు ముందుగా



అవగాహన కల్పించి, వాటిని అనుసరించి నిర్మాణం పూర్తి చేసిన ఇళ్లకు పూర్తి బిల్లుల మంజూరు ప్రక్రియను గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బాలు పంచాయతీ కార్యదర్శి అనిల్ లబ్ధిదారులకు నిబంధనలు వివరించి, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఠాకూర్ హంసవాలి

## కుటుంబానికి అండగా ఉంటా : సర్పంచ్ మేదరి టోనీ

**టీ మీడియా, ఏప్రిల్09,సింగరేణి(కారేపల్లి):** సింగరేణి గ్రామంలో ఎప్పటినుంచో నివాసం ఉంటున్న ఠాకూర్ హంసవాలి ఇటీవల మరణించిన విషయం తెలిసినదే. ఆమె దశదిన కర్మలు గురువారం కారేపల్లిలో ఆమె స్వగృహం నందు జరగగా ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) హాజరై ఆమె ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.అలాగే కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందజేసి, భవిష్యత్తులో కూడా ఈ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. సర్పంచ్ టోనీ చేసిన ఈ సహాయాన్ని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.



## ఎన్.ఎస్.యు.ఐ 56వ ఆవిర్భావ వేడుకలు

**టీ మీడియా ,ఏప్రిల్ 9, ఖమ్మం** :డిసిసి ఖమ్మం కార్పొరేషన్ నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ని మర్యాదపూర్వకంగా కలిసిన డిసిసి ఖమ్మం నగర ఉపాధ్యక్షులుగా పాలకుర్తి నాగేశ్వరావు , డిసిసి ఖమ్మం నగర కార్యదర్శిగా ఎన్నిక కాబడిన గంగిశెట్టి శ్రీనివాసరావు , సంపటం నరసింహారావు , కోనేటి నారాయణ . ఈ సందర్భంగా నగర అధ్యక్షులు దీపక్ చౌదరి వారిని శాలువాలతో సత్కరించి అభినందించారు . ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య , ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు వేగినాటి ఉదయ్ , మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేఖ భార్గవి మొదలు వారు నూతనంగా ఎన్నిక కాబడిన నగర కమిటీని అభినందించారు . ఎన్.ఎస్.యు.ఐ 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసి రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు కేక్ కటింగ్ చేశారు .

## అనారోగ్యం మాలెంపాటి లక్ష్మీబాయి మృతి



**టీ మీడియా,ఏప్రిల్09,సింగరేణి(కారేపల్లి):**సింగరేణి మండలం మాణిక్యరం గ్రామానికి చెందిన మాలెంపాటి లక్ష్మీబాయి (65) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. ఆమె మృతి గ్రామంలో విషాదాన్ని నింపింది. మృతురాలికి ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆమె పార్థివదేహానికి నివాళులర్పించిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు కొర్లపాటి కృష్ణమూర్తి, చాగంటి వెంకటేశ్వర్లు, మేకల వీరన్న, ఈదర చాలపతిరావు, కాపా చంద్రశేఖరరావు, కడప పుల్లారావు, నామా బుచ్చయ్య, ఈదర సందీప్, కొండబోయిన జ్యోతి, పోతర్ల నాగేశ్వరరావు, ఠాగూర్ విటల్ సింగ్, తోటకూరి వెంకటేశ్వర్, సురా సుబ్బారావు, వెంకట నరసయ్య, వీరభద్రరావు, సురేష్, కోటేశ్వరరావు, రమేష్, శ్రీదేవి, ఉమావతి తదితరులు పాల్గొన్నారు. అంతిమయాత్రలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమెకు ఘన నివాళులు అర్పించారు.



## గ్రామ పంచాయతీకి బాడీ ఫ్రీజర్ వితరణ

**టీ మీడియా,ఏప్రిల్09,సింగరేణి(కారేపల్లి):** గేటుకారేపల్లి గ్రామపంచాయతీకి జక్కుల కొమరయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారులు మృతదేహాన్ని భద్రపర్చటానికి ఫ్రీజర్ బాక్స్ ను గురువారం వితరణ చేశారు.గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన జక్కుల కొమరయ్య ఇటీవల మృతిచెందగా గురువారం వారి సంస్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా జక్కుల కొమరయ్య కుమారులు జక్కుల చేరాలు, కుమార్, కొండలు, బాలరాజు లు ఫ్రీజర్ బాక్స్‌ను కార్యదర్శి కొత్తపల్లి అనూష కు అందజేశారు.కొమరయ్య సంస్మరణ కార్యక్రమానికి సర్పంచ్‌లు పూసం ఎల్లయ్య, ఈసం మోతీవీరస్వామి, ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పగడాల మంజుల, అడ్డగోడ ఐలయ్య, తోటకూరి శ్రీనివాసరావు, డేగల ఉపేందర్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నం వీరేందర్ లు హాజరై జక్కుల కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్

**టీ మీడియా,ఏప్రిల్09,సింగరేణి(కారేపల్లి):** భజ్యాతండా సీసీ రోడ్డు పనులను సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు గురువారం ప్రారంభించారు. ఆర్ అండ్ బీ రోడ్డు నుండి స్మశాన వాటిక వరకు సీసీ రోడ్డు



మంజూరైంది.ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ తోడ్పాటుతో గ్రామపంచాయతీలోని అన్ని రహదారులు సీసీగా చేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తుల సహకారంతో శివారు గ్రామాల్లో సైడ్ డ్రైనేజీ, నిర్మాణం చేసి ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దటం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ భూక్య మోహనరావు, జీపీ సెక్రెటరీ ధారావత్ జ్యోతి, నాయకులు అజ్మీర హేమ్లా నాయక్, అజ్మీర రవి, అజ్మీర నారాయణ, అజ్మీర సురేష్, అజ్మీర రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న విత్తన కంపెనీల మోసం

రైతులు జిల్లా కలెక్టర్ దురిశెట్టి అను దీప్ కి ఫిర్యాదు చేసి ఉన్నారు, గిరిజన రైతులు భూక్యా నగేష్, నాలుగు ఎకరాలు, భూక్యా కిషన్ మూడు ఎకరాల 150 రోజులు పంటను పశువుల విత్తన మొక్కజొన్న కంకులు పశువులు తింటే చనిపోయే అవకాశం ఉందని ప్రచారం జరగడంతో వారం రోజుల క్రితం నిప్పు పెట్టారు , మరో ఇరవై ఐదు మంది రైతులు వంద ఎకరాల విస్తీర్ణంలో మొక్కజొన్న సాగు చేయడం జరిగింది. మొక్కజొన్న పంటను కాలబెట్టిన పంటను రైతు సంఘం పరిశీలించిన అనంతరం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఉపాధ్యక్షులు దుర్గ కృష్ణ మాట్లాడుతూ భవిష్యత్తులో రైతులు కూడా అగ్రిమెంట్ లేకుండా కంపెనీల ఆర్గనైజేర్లు మధ్యవర్తుతుల మాటలు నమ్మి కంపెనీ విత్తనాలు సాగు చేయెుద్దని సూచించారు.రైతు సంఘం బృందం స్థానిక వ్యవసాయ అధికారికి తెలియజేయడంతో మండల వ్యవసాయ అధికారి తారా దేవి ఏఈఓ నివేదిత తో కలిసి పంట పొలాలను పరిశీలించారు విత్తన కంపెనీలు ప్రతినిధులు కనీసం ఫోన్లు ఎత్తి సమాచారం కూడా ఇవ్వటం లేదని రైతులు వాపోయారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి సకినాల శ్రీనివాసరావు సిఐటియు జిల్లా నాయకులు బాదవత్ శ్రీనివాసరావు, రైతులు లక్ష్మణ్, రాందాస్, శివ, భూక్యా బాబు, పద్మా బాధిత రైతులు పాల్గొన్నారు.